క్లుప్తంగా

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



ఇందల్వాయి: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నియంత్రణ అధికారి తుకారం రాథోడ్ సూచించారు. ఇందల్వాయి ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉండేలా జీపీ సిబ్బందితో కలిసి కృషి చేయాలన్నారు. అధికారులు సంతోష్, హెచ్ఈవో శంకర్, సిబ్బంది అక్బర్ అలీ, దేవపాల తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి



నిజామాబాద్‌నాగారం: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు డిమాండ్ చేశారు. పట్టణంలోని మల్లు స్వరాజ్యం ట్రస్టు భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. నాయకులు శిర్ప హనుమాండ్లు, లావు వీరయ్య, ఈవీఎల్ నారాయణ, కార్యదర్శి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

జీతాలు సకాలంలో చెల్లించాలి



నిజామాబాద్ సిటీ: జిల్లాలోని వైద్యశాఖలో పనిచేస్తున్న ఆశ సిబ్బందికి పెండింగ్ వేతనాలు, ప్రోత్సాహకాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండు నెలలుగా ప్రభుత్వం ఆశలకు వేతనాలు నెలాఖరున చెల్లిస్తుందన్నారు. కానీ గత నెల వేతనాలు ఇప్పటికీ చెల్లించలేదని, పండుగలు సమీపిస్తున్నందున సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఆశల సమస్యలను పరిష్కరించాలన్నారు. రేణుక, సుకన్య, స్వప్న, లలిత, శోభ, పర్వియన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ లీగల్ సెల్ సంబురాలు



ఖలీల్‌వాడి: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో మంగళవారం నగరంలోని జిల్లా కోర్టు ఎదుట బీజేపీ లీగల్ సెల్ న్యాయవాదులు సంబురాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎగ్జిట్ పోల్స్ సర్వేలను తలకిందులు చేస్తూ అక్కడి ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి పట్టం కట్టడంపై సంతోషాన్ని వెల్లడించారు. నాయకులు బిట్ల రవి, పిల్లి శ్రీకాంత్, వసంతరావు రాజు, మాణిక్‌రాజు, చిన్న నాయక్, వెంకటేష్, అరేటి నారాయణ, శ్రీమాన్, రవి ఉన్నారు.

పాత పెన్షన్‌ను వర్తింపజేయాలి



నిజామాబాద్‌అర్బన్: 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌ను వర్తింపజేయాలని పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేటి వినోద్‌కూమార్ కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి మంగళవారం టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి విన్నవించారని ఆయన తెలిపారు. వేం నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాయకులు ఇమ్మడి సంతోష్ కుమార్, వేణుగోపాల్, రవిందర్, పరమేశ్వర్, రామకృష్ణ పాల్గొన్నారు.

బల్దియాలో బతుకమ్మ



నగర కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన భారీ బతుకమ్మ



కార్పొరేషన్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది







పూజలు నిర్వహిస్తున్న మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్లు



హమాల్‌వాడిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం బతుకమ్మ సంబురాలను వైభవంగా నిర్వహించారు. మహిళా సిబ్బంది, ఉద్యోగులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యాలయ ఆవరణ అంతా బతుకమ్మ పాటలతో హోరెత్తింది. ఒక్కేసి పువ్వేసి చందమామ... రామా రామా ఉయ్యాలో.. అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. మేయర్ దండు నీతూ కిరణ్ బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మలను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన నీటిలో నిమజ్జనం చేశారు. మున్సిపల్ కమిషనర్ మకరందు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్పొరేటర్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు. అలాగే హమాల్‌వాడిలో సంతోషిమాత సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ ఆడారు. అలాగే నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు.





నగరంలోని మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో..

నగరాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నా

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ప్రతి డివిజన్‌కు రూ.10లక్షల నిధుల కేటాయింపు



సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, మేయర్ నీతూకిరణ్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ నగరాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామని, అందుకు కావలసిన నిధులు మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి కేటాయిస్తున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు డివిజన్‌లలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన మేయర్ నీతూ కిరణ్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో డివిజన్‌కు రూ. 10లక్షల చొప్పున నిధులు మంజూరే చేస్తున్నామని, ఇందులో భాగంగా 36, 43వ డివిజన్‌లకు నిధులు మంజూరు చేశానన్నారు. నగర అభివృద్ధి, సుందరీకరణకు నిధులు కోరుతూ గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును కోరినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని నియోజకవర్గాలను సమదృష్టితో చూడాలన్నారు. కొడంగల్, ఖమ్మం, నల్గొండలతో పాటు నిజామాబాద్‌పైన కూడా దృష్టిపెట్టాలని సూచించారు. కార్పొరటర్లు మాస్టర్ శంకర్, గోపిడి స్రవంతి రెడ్డి, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న కార్మికులు

నిజామాబాద్ సిటీ: తమ సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లడుతూ.. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు నెలనెలా ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, రెండు జతలు చెప్పులు, దుస్తులు సరిగా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు భూపతి, ఏక్‌నాథ్, సంతోష్‌సింగ్, మోహన్, రవి, గంగశంకర్, శ్రావణ్, వెంకటేష్, మహేష్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి నమోస్తుతే..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పలుచోట్ల మహాలక్ష్మి దేవిగా, పలుచోట్ల సరస్వతిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లోని దేవి మండపాల వద్ద మహిళలు కుంకుమార్చనలు, దీపారాధన, కలశపూజలు నిర్వహించారు. అలాగే మండపాల నిర్వాహకులు అన్నదానాలు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని జలాల్‌పూర్, పాల్దా, గూపన్‌పల్లి గ్రామాల్లోని దుర్గామాత మండపాల వద్ద రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ మౌలిక వసతులతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తామని వివరించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పాల్దా మహాలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. నగరంలోని తుల్జాభవానీ మాతా మందిరంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు పొలాస సత్యనారాయణ,చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్‌తో కలిసి జగన్‌ను సత్కరించి, భగవద్గీత బహూకరించారు.

లక్ష్మీ గణపతి ఆలయంలో కవి సమ్మేళనం



మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) పరిధిలో గల శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో దుర్గా నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఆధ్యాత్మిక, భక్తి కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బోధన్, కామారెడ్డి, నిజామాబాద్‌కు చెందిన 20మందికిపైగా కవులు అమ్మవారిని వర్ణిస్తూ, స్తుతిస్తూ తమ కవితా గానాన్ని విన్పించారు. కవులందరినీ ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించారు. అనంతరం ధర్మం కోసం.. దుర్గా, గణపతి ఉత్సవాలు అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు.











పాల్దాలో అమ్మవారికి పూజలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. పెద్దవాల్గోట్‌లో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు.. గడ్కోల్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు.. నడిపల్లితండాలో.. ధర్మారం(బి) గ్రామంలో..



జక్రాన్‌పల్లిలో..



ఆర్యనగర్ అభయ వీర హనుమాన్ మందిరంలో..



నగరంలోని తుల్జాభవాని ఆలయంలో..



నగరంలోని ఎల్లమ్మగుట్ట రేణుక సంఘంలో..



పడకల్ గ్రామంలో అన్నదానం

మోపాల్‌లో సామాజిక తనిఖీ ప్రజావేదిక



మోపాల్‌లో మాట్లాడుతున్న అధికారులు

మోపాల్: మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా గతేడాదిచేసిన పనులపై సామాజిక తనిఖీ మూడోవిడత ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. గత నెల 27 నుంచి అక్టోబర్ 7వరకు గ్రామాల్లో నిర్వహించిన తనిఖీలను బృందం సభ్యులు డీఆర్‌డీవో సాయాగౌడ్, స్టేట్ మానిటరింగ్ టీం నారాయణ సమక్షంలో బహిర్గతం చేశారు. తనిఖీల్లో ఎఫ్ఏలు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు చేసిన తప్పిదాలను ఎత్తి చూపుతూ వారి నుంచి వివరణలు తీసుకున్నారు. ఏడాది కాలంలో 21 గ్రామ పంచాయతీల్లో మొత్తం రూ.3.37కోట్ల పనులు చేపట్టారు. అందులో అవినీతి, అక్రమాలు చోటుచేసుకోగా, రూ.21వేలు ఫెనాల్టీ విధించారు. రూ.12వేలు రికవరీ చేశారు. పలు సాంకేతిక కారణాలు, తప్పిదాల కారణంగా కూలీ డబ్బులు జమ కాకపోగా, సంతకాలు ఫోర్జరీ జరిగినట్లు తనిఖీల్లో వెల్లడైంది. పలు గ్రామాల్లో ఎఫ్ఏలు, టీఏ, పంచాయతీ కార్యదర్శుల మధ్య కొంత వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారుల ఎదుట వాగ్వాదానికి దిగడంతో కొంత గందరగోళం నెలకొన్నట్లు తెలిసింది. అదేవిధంగా అక్రమాల విషయంలో ఎఫ్ఏలు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులపై డీఆర్‌డీఓ సాయాగౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎలాంటి తప్పిదాలు, అక్రమాలకు తావివ్వకూడదని, రికవరీల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మండల అధికారులకు సూచించారు. ఎంపీడీవో రాములు నాయక్, అధికారులు అంజాద్ అలీ, ఎంపీవో కిరణ్‌కుమార్, ఏపీఓ సునీత, ఎస్ఆర్‌పీ పాండురంగ, టీఏలు సాగర్, సరిత, సంపూర్ణ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డికి వినతి..



నిజామాబాద్ సిటీ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్‌లోని గిరిజన వసతి గృహంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. గిరిజన శాఖ సీఎం పరిధిలో ఉండడంతో ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మోహన్‌రెడ్డి వెంట ఎస్టీ సెల్ నాయకుడు చంద్రునాయక్ ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

ముగిసిన కబడ్డీ శిక్షణ శిబిరం

బాల్కొండ: ముప్కాల్‌లో ముప్కాల్‌స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ శిక్ష ణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈనెల 3నుంచి కబడ్డీ క్రీడాకారులకు స్థానిక ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇచ్చారు. కబడ్డీ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ శిక్షణకు సహకరించిన ముప్కా ల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,500	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,427	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	70	గాజరుగడ్డ	50	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	75	దోసకాయ	40	60
దొండ	40	60	ఆలుగడ్డ	25	50
బీర్నిసు	50	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	50	70	కరివేపాకు	50	75
మెంతికూర	70	100	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడు	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 10.30 చిట్టి పొట్టి(తెలుగు)-7.30 సత్యం సుందరం(తెలుగు)- 10.10
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

సంక్షిప్తం

సాంకేతిక పరిజ్ఞానంతో భవిష్యత్తు

సిరికొండ: సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులకు మీడియా ఎంటర్‌టైన్‌మెంట్, ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై స్థానిక ఫోటో స్టూడియోలో అవగాహన కల్పించారు. స్టూడియో నిర్వాహకుడు దర్శనం రంజిత్, వృత్తి విద్యా ఉపాధ్యాయుడు ప్రకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు



సిరికొండ: మండల కేంద్రంలోని ఎల్లం చెరువు కట్టపై బతుకమ్మ ఘాట్ వద్ద హైమాస్ట్ లైట్లను మంగళవారం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకుడు దేగాం సాయన్న, భాస్కర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, రమేష్, శోభన్, భాస్కర్‌రెడ్డి, రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సురేష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు కుమారుడి జన్మదిన వేడుకలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు కుమారుడు సందీప్‌రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీలో ఉన్న దివ్యాంగుల మధ్య ఆయన కేక్‌కట్‌చేసి బహుమతులు అందజేశారు. నిర్వాహకులు సిద్ధయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణం కేటాయింపుపై నిరసన

నిజామాబాద్‌అర్బన్: రేషన్ దుకాణం కేటాయింపుల్లో నిబంధనలు పాటించలేదంటూ మాక్లూర్ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన పలువురు ఆర్డీవో కార్యాలయంలో నిరసన చేపట్టారు. పక్క గ్రామమైన వల్లభపూర్ గ్రామవాసికి తమ గ్రామం కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం అమలు చేశామని ఆర్డీవో తెలిపారు. దీనిపై కలెక్టర్‌ను కలుస్తామని గ్రామస్తులు తెలిపారు.

ఏడాది వ్యవధిలో రెండు ఉద్యోగాలు



సిరికొండ: కానిస్టేబుల్‌గా ఎంపికైనా ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో మొక్కవోని దీక్షతో శిక్షణ పొంది ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది రావుట్ల గ్రామానికి చెందిన మందముల సౌమ్య. సౌమ్య బీఎస్సీ బీఎడ్ చదివింది. గత ఏడాది వెలువడిన ఫలితాల్లో తన భర్త సుమన్‌తో పాటు తాను సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో టీచర్ ఉద్యోగం కోసం ప్రిపేర్ అయింది. వందో ర్యాంకు సాధించి ఎస్జీటీ ఉద్యోగానికి ఎంపికైంది. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిన అనంతరం ఉద్యోగానికి ఎంపికైనట్లు అధికారులు మంగళవారం సందేశం ఇచ్చారని ఆమె తెలిపారు.

ప్రేమ్‌లాల్‌కు అర్పిత అవార్డు

నిజామాబాద్ రూరల్: జిల్లాకు చెందిన కవి, ఉపాధ్యాయుడు ప్రేమ్‌లాల్‌కు ప్రతిష్ఠాత్మకమైన అర్పిత పురస్కారం లభించింది. ఈ మేరకు సంస్థ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో ప్రెస్‌క్లబ్‌లో ప్రేమ్‌లాల్‌ను సన్మానించనున్నట్లు వారు తెలిపారు.